సమష్టి కృషితోనే సత్ఫలితాలు

- కలెక్టర్ రిజ్వాన్ బాషా
- ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసపత్రాల ప్రదానం

జనగామ రూరల్: సమష్టి కృషితోనే సత్ఫలితాలు లభిస్తాయని కలెక్టర్ రిజ్వాన్ బాషా అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని గురువారం కలెక్టర్ కార్యాలయంలో 284 మంది ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసపత్రాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాలుగు సంక్షేమ పథకాల అమలులో అధికారులు బిజీగా ఉండటం వల్ల గణతంత్ర దినోత్సవం రోజున అవార్డుల ప్రదానం వాయిదా వేసినట్లు తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో భాగంగా క్షేత్ర స్థాయి పరిశీలన, గ్రామ సభలను విజయవంతం చేసిన మండల ప్రత్యేక అధికారులు, రెవెన్యూ విభాగం, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, విద్యుత్, వైద్యారోగ్య, విద్య, ఎక్సైజ్ తదితర శాఖలకు చెందిన అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, జెడ్పీ సీఈఓ మాధురి షా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, డీపీఓ స్వరూప, డీఆర్డీఏ వసంత, కలెక్టరేట్ ఏఓ మన్సూర్, ఇతర వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


కలెక్టర్ రిజ్వాన్ బాషా చేతుల మీదుగా ప్రశంసపత్రం అందుకుంటున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని


రాజేశ్, సబ్ రిజిస్ట్రార్ సీనియర్ అసిస్టెంట్


శ్రీధర్‌రావు, హార్టికల్చర్ అధికారి


వసంత, డీఆర్‌డీఓ


స్వరూప, డీపీఓ


రామారావు, డీఏఓ


శ్రీనివాస్, డీటీ, సివిల్ సప్లై


ఫ్లొరెన్స్, డీడబ్ల్యూఓ


రవీందర్, బీసీ సంక్షేమాధికారి


నరేందర్, మార్కెటింగ్ అధికారి


గోపాల్, సబార్డినేట్, డీపీఆర్‌ఓ


రాజేందర్, ఎంఈఓ, జనగామ


గౌతమ్, ఈడీఎం


సిద్దేశ్వర్, కలెక్టర్ డ్రైవర్


వెంకటేష్, కానిస్టేబుల్, ఆర్టీఓ


రాధాకిషన్‌రావు, పశుసంవర్ధక శాఖ


రాజేందర్, డీసీఓ


శంకర్, తహశీల్దార్, రఘునాథపల్లి


మనోహరస్వామి, గ్రామ కార్యదర్శి, వడ్లకొండ


సంపత్‌కుమార్, ఎంపీఓ, జనగామ


రాజేంద్ర ప్రసాద్, ఉద్యోగి


హుస్సేన్ తహసీల్దార్, జనగామ


ప్రశంసపత్రాలతో జఫర్‌గఢ్ మండల అధికారులు

క్లుప్తంగా

ఫ్లెక్సీలు, జెండాల తొలగింపు

స్టేషన్‌ఘన్‌పూర్: వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలు కావడంతో స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ రాజకీయ పార్టీల జెండాలు, రాజకీయ పార్టీల నాయకులకు చెందిన ఫ్లెక్సీలను మున్సిపాలిటీ సిబ్బంది గురువారం తొలగించారు. ఎన్నికల కోడ్ మార్చి 8వ తేదీ వరకు ఉంటుందని, నిబంధనలకు విరుద్ధంగా ఎవ్వరూ ఫ్లెక్సీలు, జెండాలను ఏర్పాటు చేయవద్దని మున్సిపాలిటీ, రెవెన్యూ అధికారులు సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

రేషన్ బియ్యం పట్టివేత

కొడకండ్ల: మండలంలోని గిర్నితండాలో గురువారం ఉదయం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా పక్కా సమాచారం మేరకు ధరావత్ సురేష్ అక్రమంగా నిల్వ చేసిన మూడు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై చింత రాజు తెలిపారు. నిందితుడిని విచారించగా రేషన్ లబ్ధిదారుల నుంచి రూ.10కి కిలో చొప్పున కొనుగోలు చేసి విక్రయించేందుకోసం ఇంట్లో నిల్వ చేసినట్లు ఒప్పుకున్నాడని, రేషన్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసినా, తరలించినా చట్టరీత్యా చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

గుడుంబా స్వాధీనం

చిల్పూరు: ద్విచక్రవాహనంపై గుడుంబాను తీసుకెళ్తుండగా స్వాధీనం చేసుకుని బానోత్ రమేశ్‌ను అరెస్టు చేసినట్లు స్టేషన్‌ఘన్‌పూర్ ఎక్సైజ్ సీఐ భాస్కర్‌రావు తెలిపారు. మండలంలోని యాపల్‌బోల్‌తండా నుంచి మల్కాపూర్ వరకు జిల్లా ప్రొహిబిషన్ అధికారి ఆదేశాల మేరకు గురువారం పోలీసులు రూట్‌వాచ్ నిర్వహించారు. కాగా, ద్విచక్రవాహనంపై రమేశ్ అనుమానాస్పదంగా వెళ్తుండగా వెంబడించి పట్టుకుని సోదా చేశారు. అతని వద్ద నాలుగు లీటర్ల గుడుంబా లభించడంతో స్వాధీనం చేసుకుని ద్విచక్ర వాహనం సీజ్‌చేసి రమేశ్‌ను అరెస్టు చేసినట్లు తెలిపారు. రూట్ వాచ్‌లో సుధామాదురి, శ్రీనివాస్‌రావు, దస్తగిరి, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న బంగారం అప్పగింత



జనగామ రూరల్: కారులో పోగొట్టుకున్న బంగారాన్ని బాధిత మహిళ ఫిర్యాదుతో పోలీసులు స్పందించి కొద్ది క్షణాల్లోనే వెతికి పట్టుకుని తిరిగి అప్పగించారు. ఎస్సై పి.దామోదర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బొడ్డు దివ్య–రాజశేఖర్ దంపతులు హైదరాబాద్‌లోని అంబర్‌పేటలో నివాసం ఉంటున్నారు. గురువారం ఉదయం జనగామలో బర్త్‌డే ఫంక్షన్‌కు హాజరయ్యేందుకు ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి ఓ ప్రైవేట్ కారులో వచ్చారు. అదే సమయంలో కారులో నాలుగు తులాల బంగారం ఉన్న హ్యాండ్ బ్యాగ్‌ను మర్చిపోయారు. విషయాన్ని జనగామ పోలీస్‌స్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించి పోగొట్టుకున్న బంగారాన్ని వెతికి పట్టుకుని అప్పగించడం జరిగిందని ఎస్సై తెలిపారు. ఎస్సై భరత్, క్రైం సిబ్బంది కరుణాకర్ పాల్గొన్నారు.

'తప్పుడు ప్రకటనలు ఉపసంహరించుకోవాలి'



జఫర్‌గఢ్: బీజేపీపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన తప్పుడు ప్రకటనలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కోరుకొప్పుల నాగేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. మండలంలోని కూనూర్ గ్రామంలో శక్తికేంద్రం ఇన్‌చార్జ్ ఇల్లందుల సారయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ అంటే బ్రిటీష్ జనతా పార్టీ అని సీఎం రేవంత్‌రెడ్డి అనడాన్ని తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. పోతోజు ఎల్లాచారి, తీగారపు బుచ్చయ్య, మూల మహేష్‌గౌడ్, మహేష్, సంపత్ పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత


ఎల్‌ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని నమిలిగొండ గ్రామానికి చెందిన మేడారపు సత్యనారాయణ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ శస్త్ర చికిత్స నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా మాజీ ఎంపీటీసీ పురమాని రజాక్ యాదవ్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు స్పందించిన ఎమ్మెల్యే కడియం సీఎం సహాయనిధి నుంచి రూ.2.25లక్షల విలువైన ఎల్‌ఓసీ మంజూరు చేయించి పత్రాన్ని బాధితుడి కుమారుడు గణేష్‌కు గురువారం హనుమకొండలో అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎంఆర్‌ఎఫ్ పేదలపాలిట సంజీవనిలా పనిచేస్తుంతదని, పేదల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో పనిచేస్తుందన్నారు.

హక్కులపై అవగాహన కలిగి ఉండాలి


మాట్లాడుతున్న తహసీల్దార్ ప్రకాశ్‌రావు

బచ్చన్నపేట: హక్కులపై ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ ప్రకాశ్‌రావు అన్నారు. గురువారం మండలంలోని బసిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలు కుల వివక్షకు గురైతే వెంటనే ఫిర్యాదు చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్సై ఎస్‌కే హమీద్, ఎంఆర్‌ఐ శ్రీనివాస్‌రావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసచారి పాల్గొన్నారు.

టీయూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

దేవరుప్పుల : తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీయూటీఎఫ్) జిల్లా నూతన సంవత్సరం క్యాలెండర్, డైరీని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ చేతుల మీదుగా గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సర్వతోముఖాభివృద్ధి సాధనకు విద్యావ్యవస్థ ఎంతో కీలక భూమిక పోషిస్తుందని పేర్కొన్నారు. ఆ దిశగా ఉపాధ్యాయులు గురుతర బాధ్యతతో పని చేసి విద్యార్థుల ఉన్నతికి తోడ్పడాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రావుల వెంకటేశ్వర్లు గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మ భగవాన్ రెడ్డిలు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బుర్ర రమేష్ గౌడ్, టీయుటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లకావత్ ఈర్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఫిబ్రవరి 2న వజ్రోత్సవ పోటీలు

చిల్పూరు: ఫిబ్రవరి 2వ తేదీన చిన్నపెండ్యాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో మండల స్థాయి ఎఫ్‌ఎల్‌ఎన్ వజ్రోత్సవ పోటీలను నిర్వహించనున్నట్లు ఎంఈఓ దాసరి గోవర్దన్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో ఆయన మాట్లాడారు. 1వ తరగతి నుంచి 7వ తరగతి విద్యార్థులకు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పోటీల్లో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొనేలా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని ఆయన కోరారు.

నియామకం

చిల్పూరు: భూమాత రైతు సంక్షేమ సంఘం రాష్ట్ర ఇన్‌చార్జ్‌గా మల్కాపూర్ గ్రామానాకి చెందిన సాంబారి రాజేశ్వర్, జిల్లా అధ్యక్షుడిగా వెంకటాద్రిపేటకు చెందిన దేవి తిరుపతిరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాద గట్టయ్య యాదవ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఇరువురిపై కేసు నమోదు

చిల్పూరు: అర్ధరాత్రి కొట్టుకున్న ఇరువురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... మల్కాపూర్ గ్రామానికి చెందిన ఆనందాస్ నవ్యశ్రీ అనే యువతి ల్యాబ్ టెక్నిషియన్‌గా పనిచేస్తోంది. నవ్యశ్రీ ఇన్‌స్టాగామ్‌లో పరిచమైన ధర్మసాగర్ మండలం రాంపూర్‌కు చెందిన నిఖిల్ రోజూ ఫోన్‌లో మాట్లాడుకుంటున్నారు. కాగా, నాలుగు రోజులుగా నిఖిల్ ఫోన్‌ను నవ్యశ్రీ ఎత్తకపోవడంతో బుధవారం అర్ధరాత్రి మల్కాపూర్‌లోని ఆమె ఇంటికి వచ్చి తలుపు తట్టాడు. శబ్దం విన్న తండ్రి మార్కండేయ డోర్ తెరిచి కోపంతో నిఖిల్‌ను కర్రతో కొట్టాడు. దీంతో నిఖిల్ అతనిపై ప్రతి దాడికి పాల్పడ్డాడు. కాగా, ఇద్దరు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

భూ యజమానిని బెదిరించిన ఇద్దరిపై..

మండలంలోని రాజవరం గ్రామంలో భూయజమానిని బెదిరించిన తండ్రి కొడుకులపై పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు.. గ్రామానికి చెందిన మారేపల్లి ప్రభాకర్‌రెడ్డి వ్యవసాయ భూమి పక్కనే వరికుప్పల రాజమౌళికి భూమి ఉంది. ఇటీవల ప్రభాకర్‌రెడ్డి భూమిలోకి రాజమౌళితో పాటు కుమారుడు తిరుపతి వెళ్లి అతడిని బెదిరించడంతో గురువారం ఇద్దరిపై ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

సంతాపం

పాలకుర్తి: దర్దేపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు తాడెం రవి తండ్రి పాపయ్య మృతి చెందాడు. కాగా, గురువారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నాయకులతో కలిసి గ్రామానికి చేరుకుని పాపయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు. ఆయన వెంట నవీన్, ప్రకాశ్, శ్రీనివాస్, కర్నాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

అండర్ పాస్ కోసం కొనసాగుతున్న దీక్షలు

జనగామ రూరల్: పట్టణంలోని బాణాపురం ఇందిరమ్మ కాలనీ వద్ద అండర్ పాస్ నిర్మించాలని సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి ఏడో రోజుకు చేరాయి. నిరాహార దీక్షను బాణాపురం 5 వార్డు పార్టీ కార్యదర్శి ధరావత్ మహేందర్ పూలమాల వేసి ప్రారంభించారు. కాసుల నీల, తాటి వసంత, శ్రీపతి మమత, మాలోత్ ఈరమ్మ, గుగ్గిళ్ల పద్మ, మాచర్ల కుమారి, కాసుల రాజేశ్వరి, గుగులోత్ సరోజ, మాచర్ల మానిక పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కొడకండ్ల: కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు రాజేష్‌నాయక్ కోరారు. గురువారం సిద్ధూనాయక్ అధ్యక్షతన మైదంచెరువుతండలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందన్నారు. సమావేశంలో నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి



బచ్చన్నపేట: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతానికి దాతలు సహకరించాలని బండనాగారం ప్రాథమికోన్నత పాఠశాల హెచ్‌ఎం డి. హేమరాణి కోరారు. గురువారం హెచ్‌ఎం హేమరాణి–కొండల్‌రెడ్డి దంపతులు పాఠశాలకు వాటర్ ఫిల్టర్, ప్రింటర్ వస్తువులను బహూకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కట్కూర్ స్కూల్ హెచ్‌ఎం చంద్రశేఖర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ ఇజ్జగిరి బాలలక్ష్మి, సీఆర్‌పీ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సన్మానం



పాలకుర్తి: రాఘవపురం గ్రామానికి చెందిన నాసం రాజేశ్ ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీ నుంచి కెమిస్ట్రీ విభాగంలో పీహెచ్‌డీ పట్టా పొందారు. కాగా, గురువారం జెడ్పీ ఉన్నత పాఠశాలలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మాచర్ల పుల్లయ్య, ఉపాధ్యాయులు ఆయనను ఘనంగా సన్మానించారు. హెచ్‌ఎం శైలజ, ఉపాధ్యాయులు అంజుమ్ ఫాతిమా, రమేశ్‌బాబు పాల్గొన్నారు.

అక్రమ కేసులు, నిర్బంధాలకు భయపడం


మాట్లాడుతున్న తాటికొండ రాజయ్య

- మాజీ ఎమ్మెల్యే రాజయ్య

జనగామ రూరల్: అక్రమ కేసులు, నిర్బంధాలకు భయపడమని, కడియం శ్రీహరి రాక్షస పాలనచేస్తే ప్రజలు బుద్ధిచెబుతారని, తనను గెలిపించిన కార్యకర్తలపైనే ఆయన ఇప్పుడు అక్రమ కేసులు పెట్టించి వేధింపులకు గురిచేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. గురువారం బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీహరి పార్టీ మారడంతో ఓ వైపు బీఆర్‌ఎస్ కార్యకర్తలు, మరోవైపు కాంగ్రెస్ కార్యకర్తలు కూడా ఆందోళన చెందుతున్నారని అన్నారు. కాంగ్రెస్ జెండా మోసిన నాయకులను కూడా కడియం తొక్కేశారన్నారు. కొమురవెల్లి దేవాలయ మాజీ చైర్మన్ సెవెల్లి సంపత్, స్టేషన్‌ఘన్‌పూర్ నాయకులు పాల్గొన్నారు.

భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి


మాట్లాడుతున్న సత్యం

పాలకుర్తి టౌన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సోమ సత్యం, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న అన్నారు. గురువారం మండల కేంద్రంలో నియోజవర్గంలోని ప్రజా సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్‌ఓఆర్ చట్టం ప్రకారం వారసత్వం భూ రికార్డులు పరిశీలించాలని, గత ప్రభుత్వంలో ధరణి ద్వార అనేక లోపాలు జరిగాయని, భూభారతి చట్టంలో ఎలాంటి అవకతవకుల జరిగినా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని అన్నారు. ప్రజా సంఘుల జిల్లా నాయకుల ఏదునూరి మదార్, మాసంపల్లి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

కుష్టు రహిత సమాజం అందరి బాధ్యత


ప్రతిజ్ఞ చేస్తున్న వైద్య సిబ్బంది

కొడకండ్ల: కుష్టు వ్యాధి రహిత సమాజం కోసం అందరూ బాధ్యతగా కృషి చేయాలని వైద్యాధికారి హరికృష్ణ కోరారు. గురువారం కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా గురువారం వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ దయాకర్, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వేతనాలు ఇచ్చి ఆదుకోవాలి


ఎంపీడీఓకు వినతిపత్రం ఇస్తున్న ఈజీఎస్ సిబ్బంది

కొడకండ్ల: మూడు నెలలుగా వేతనాలు రాక కుటుంబాల పోషణ ఇబ్బందికరంగా మారిందని జాతీయ ఉపాధి హామీ పథకం సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ వేతనాలు ఇవ్వడంతో పాటు ప్రతీ నెల 1వ తేదీన జీతాలు ఇచ్చి తమను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం ఎంపీడీఓ నాగశేషాద్రిసూరికి ఈజీఎస్ సిబ్బంది వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఏపీఓ కుమారస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

మహాత్మాగాంధీకి ఘన నివాళి


జఫర్‌గఢ్: మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న కాంగ్రెస్ నాయకులు


నర్మెట: నివాళులర్పిస్తున్న డీసీసీ ఉపాధ్యక్షుడు నర్సింహారెడ్డి తదితరులు


తరిగొప్పుల: ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..


దేవరుప్పులలో..కాంగ్రెస్ నాయకులు

సాక్షి నెట్‌వర్క్: జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని జిల్లా వ్యాప్తంగా గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అహింసా పద్ధతిలో శాంతియుతంగా పోరాడి దేశానికి స్వాతంత్ర్యం సముపార్జించిపెట్టిన మహనీయుడు మహాత్మాగాంధీ అని వక్తలు కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, పలు పార్టీల నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహానికి వినతి

సాక్షి నెట్‌వర్క్: మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 420 రోజులు కావస్తున్న నేపథ్యంలో ఆ పార్టీ 420 హామీలను అమలు చేయాలని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గురువారం పలు మండల కేంద్రాల్లో గాంధీ విగ్రహానికి బీఆర్‌ఎస్ నాయకులు వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, జమున, ప్రేమలతారెడ్డి, మాచర్ల గణేష్, మారపాక రవి, సిండె రామోజీ, గండి యాదగిరి, తీగల దయాకర్, చల్లా వెంకట్‌రెడ్డి, పసునూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.


జనగామ రూరల్: గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


స్టేషన్‌ఘన్‌పూర్‌లో.. రాజయ్య తదితరులు


లింగాలఘణపురంలో..

'రైతులకు ఇబ్బంది కలిగించొద్దు'

జఫర్‌గఢ్: విద్యుత్ అధికారులు రైతులకు ఇబ్బంది కలిగించొద్దని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్య కోరారు. గురువారం మండలంలోని తిమ్మాపూర్‌లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరునెలలుగా తిమ్మాపూర్‌గ్రామ శివారులో యాతం సమ్మయ్య, బక్కం సతీష్‌తోపాటు తదితర రైతులకు సంబంధించిన వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్ కాపర్‌వైరు, పరికరాలను దుండగులు ఎత్తుకెళ్లగా విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని, దీంతో వారు విద్యుత్ ఏఈ, ఏడీకి పలుమార్లు విన్నవించినా పట్టించుకోకపోవడం సరికాదన్నారు. వెంటనే ట్రాన్స్‌ఫార్మర్ బిగించాలని, లేకుంటే సబ్‌స్టేషన్ ఎదుట బాధిత రైతులతో కలిసి ధర్నా చేస్తామని తెలిపారు. సీపీఎం మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, వడ్లకొండ సుధాకర్, యాతం సమ్మయ్య, బక్కం సతీష్, గాదె నాగయ్య పాల్గొన్నారు.